7340004/2023/PAROLES-HRC-HOM01

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

సంక్షిప్త

ఖైదీలు – కేంద్రకారాగారం, రాజమహేంద్రవరం – మానిపటి చంద్రం S/o నాగయ్య, ఖైదీ నెంబర్.7337– పెరోలు (15) రోజులు పొడగింపు - ఉత్తర్వుల మంజూరు చేయడమైనది.

---

ఆంతరంగిక ( పెరోలు & హెచ్ ఆర్ సి ) శాఖ

జి.ఓ.ఆర్.టి.నెంబర్.483

తేది:03.05.2023

ఈ క్రింది వాటిని చూడండి:-

1. ప్రభుత్వ జి.ఓ.ఆర్.టి.నెంబర్.338, ఆంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ, తేదీ:28.03.2023.
2. మానిపటి సైదమ్మW/o మానిపటి చంద్రం, ఖైదీ నెంబర్.7337, కేంద్రకారాగారం, రాజమహేంద్రవరం వారి యొక్క దరఖాస్తును, శ్రీ పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి, ప్రభుత్వ విప్, ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ, వారి ద్వార తేదీ:21.04.2023.

-000-

ఉత్తరువు :-

1973, క్రిమినలు ప్రొసీజరు కోడు (1974లో 2వ కేంద్ర చట్టం) లోని 432వ విభాగం ద్వారా లభ్యమైన అధికారాలను పురస్కరించుకొని ప్రభుత్వ ప్రత్యేక కేసుగా భావించి **ఏ.పి.ప్రిజన్స్ రూల్స్, 1981లోని రూల్ 17 మరియు రూల్ 21 ని సడలిస్తూ,** కేంద్రకారాగారం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా జైలులో వుంచిన మానిపటి చంద్రం S/o నాగయ్య, ఖైదీ నెంబర్.7337, శిక్ష పడిన ఖైదీకి అమలు చేయాల్సిన శిక్షను పైన పేర్కొన్న **జి.ఓ.ఆర్.టి.నెంబర్.338, ఆంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ, తేదీ:28.03.2023** లో మంజూరయిన పెరోలు కాలం ముగిసిన తేదీ నుండి మరికొంత కాలం **11.05.2023** నుండి **25.05.2023** అనగా (15) రోజులు వరకు అమలు కాకుండా ఇందుమూలంగా నిలుపుదల చేయడమయినది **మరియు తదుపరి పెరోలు పొడగింపు ఉత్తర్వులు ఇవ్వబడవు.** ఈ నిలుపుదల ఆయన మీద ఎలాంటి ప్రతికూల నివేదిక లేకుండా వుండడం తదితర మామూలు నిబంధనలకు లోబడివుండాలి. గడువు తేదీనాడు ఆయన కారాగారానికి రిపోర్టు చేయవలసినదిగా ఆదేశించడమైనది.

2. పై ఖైదీ, గడువు తేదీనాడు కారాగారానికి వచ్చి తనకు తాను లొంగిపోనియెడల, ఆయనను అరెస్టుచేసి కారాగారానికి పంపవలసినదిగా సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు, పల్నాడు జిల్లా, నరసరావుపేట వారిని ఆదేశించడమైనది.

**(ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు ఉత్తరువు క్రింద, వారి పేరిట )**

**హరీష్ కుమార్ గుప్త**

**ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి**

ఈ క్రింది వారికి :-

సూపరింటెండెంటు ఆఫ్ జైల్స్, కేంద్ర కారాగారం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.

సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు, పల్నాడు జిల్లా.

జిల్లా ప్రొబేషను అధికారి, బాలల సంక్షేమం, సంస్కరణలు, సర్వీసులు మరియు వీధి బాలల సంక్షేమ శాఖ, గుంటూరు, గుంటూరు జిల్లా.

జైళ్ళ మరియు సంస్కరణ సేవల డైరెక్టర్ జనరల్,సి.ఎన్.ఆర్.పారడైస్,ఎన్.హెచ్-5, సర్వీసు రోడ్, తెనాలి ఫ్లైఓవర్ జంక్షన్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503, ఆంధ్ర ప్రదేశ్.

నకలు ప్రతి : మానిపటి చంద్రం S/o నాగయ్య, ఖైదీ నెంబర్.7337,
మాచర్ల రోడ్, ఇందిరా నగర్, కారంపూడి - గ్రామం & మండలం, పల్నాడు జిల్లా.
మినిస్టర్ పేషి/ఓపి/ఎస్ ఎఫ్/ఎస్ సి.

// ఉత్తరువు ద్వారా పంపడమైనది //

RJ Jadhe
విభాగాధికారి